ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

వార్త న్యూస్ యాప్ డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

24-07-2025,గురువారం

## రూ.200 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తి: డిప్యూటీ సీఎం భట్టి




**జూలై24,హైదరాబాద్:**తెలంగాణలోని మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం మహాలక్ష్మి పథకం తెచ్చిందని ఈ మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసి లవాభాల్లో వెళ్తుందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అన్నారు.ఈమేరకు బుధవారం హైదరాబాద్లోని ఎంజీబీఎస్ బస్టాండ్‌ప్రాంగణంలో మహాలక్ష్మిమహిళల 200 కోట్ల ప్రయాణ వేడుకలు ఘనంగా జరిగాయి.200 కోట్ల ఉచిత ప్రయాణాలు ఈ వేడుకల్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. మహాలక్ష్మి ఉచితబస్సు ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్న మహిళలను,ఈస్కీమ్ను సమర్థవంతంగా అమలు చేస్తోన్న ఆర్టీసీ సిబ్బందిని వారు సన్మానించారు.200 కోట్ల ప్రయాణాల ద్వారా మహిళలు ఆదా చేసుకున్న రూ.6680 కోట్ల చెక్కు ప్రభుత్వం తరపున ఆర్టీసీ ఉన్నతాధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహాలక్ష్మి పథకానికి సంబంధించిన జీరో టికెట్ల రియం బర్స్మెంట్ను ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఆర్టీసీకి చెల్లిస్తాం దన్నారు.ఈ పథకం ద్వారా ఆర్టీసీ ఆర్థికంగా బలోపే తమవుతోందని తమప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2400కొత్త బస్సులను సంస్థ కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.హైదరాబాద్ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు 2800 ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలుకు టీజీఎస్ ఆర్టీసీ కసరత్తు చేస్తోందన్నారు.సంస్థలో ఇప్పటికే 11శాతం ఎలక్ట్రిక్ బస్సులున్నా యని ఉచిత ప్రయాణమే కాదు.బస్సులకు మహిళలను తమ ప్రభుత్వం యజమాను లను చేసిందని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.20వేల కోట్లతో రోడ్ల మరమ్మత్తులు,అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్లాన్ చేస్తోందని,దాని ద్వారా ప్రజా రవాణా వ్యవస్థ మరింతగా ప్రజలకు చేరువ అవుతుందని అన్నారు.ఆర్టీసీకి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని స్పష్టం చేశారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తోన్న ఆర్టీసీ సిబ్బందిని అభినందించారు.35లక్షలమంది మహిళలు రాకపోకలు మహిళలదైనందిన జీవితంలో మహాలక్షి పథక భాగమైందని >>2

## భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి ఉధృతి




**జూలై24,రాష్ట్రవ్యాప్తంగా** కురుస్తున్న ఎడతెరిపి లేకుండా భారీ వర్షాల ప్రభావం గోదావరిలో స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా భద్రాచలం వద్ద గోదావరి నది ఉధృతి గణనీయంగా పెరుగుతోంది.వర్షాల కారణంగా అప్‌స్ట్రీమ్ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున వరద నీరు గోదావరిలోకి వచ్చి చేరుతోంది.దీంతో భద్రాచలం పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికార యంత్రాంగం హెచ్చరిస్తోంది.గోదావరి నీటి మట్టం వేగంగా పెరుగుతోంది.బుధవారం ఉదయం 6 గంటల సమయంలో గోదావరి నీటి మట్టం 17 అడుగులుగా నమోదవగా, సాయంత్రానికి అది 18.80 అడుగులకు చేరింది. అంటే ఒక్క రోజులోనే దాదాపు 2 అడుగుల మేర పెరిగినట్టయ్యింది.వర్షాలు ఇంకా కొనసాగుతుండటంతో నీటి మట్టం మరింత పెరిగే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి 43 అడుగులు కాగా,నది ప్రవాహం దానిని దాటి వెళ్లే పరిస్థితులు ఏర్పడకముందే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.తాలిపేరు >>2

## విజయ్ దేవరకొండకు మరోసారి ఈడీ నోటీసులు



**జూలై24,**బెట్టింగ్ యాప్స్ కేసు తెలంగాణ రాష్ట్రంలో సంచలనం రేపిన విషయం తెలిసిందే.ఈకేసులోపలువురు సినీప్రముఖులు, సెలబ్రిటీల ప్రమేయం ఉందని ఈడీ ఆరోపిస్తున్నది. ఇందులో భాగంగా ముందుగా ఈడీ ఆగస్టు 6వ తేదీన విచారణకు హాజరు కావాలని నోటీసులు ఇచ్చింది.అయితే ఇప్పుడు ఆగస్టు11న విచారణకు రావాలని మరోకసారి నోటీసులను జారీ చేసింది.విజయ్ దేవర కొండ తోపాటు రానాదగ్గుబాటి, ప్రకాష్‌రాజ్,మంచు లక్ష్మిలకు కూడా ఈడీ సమన్లు జారీ చేసింది.ప్రకాష్ రాజకు జులై 30న,విజయ్ దేవరకొండ ఆగస్టు 6న,మంచులక్ష్మిని ఆగస్టు 13న హాజర కావాలని ఈడీ ఆదేశించింది. జీవితాలను పాడుచేస్తున్న ఇలాంటి యాప్స్ లకు దూరంగా ఉండాలి.బెట్టింగ్ యాప్స్ ద్వారా ఎంతో మంది ఆత్మహత్యలకు >>2

## హెచ్1బి వీసాదారులపై ఎన్టిఎ మరో దెబ్బ




**జూలై24,**అమెరికాలో పనిచేస్తున్న హెచ్1బి వీసా దారులకు ఊహించని షాకు తగులుతున్నాయి.ఎవరైనా హెచ్1బీ వీసా ఉన్నవాళ్లు ఉద్యోగం లేకుండా ఖాళీగా ఉండడం లేదా వేరే ఉద్యోగం మారడం లాంటివి జరిగినప్పుడు వాళ్ల వీసా గ్రేస్ పిరియడ్లో ఉంటుంది.ఇది 60 రోజులు ఉంటుంది. ఈ గ్రేస్ పిరియడ్లో అమెరికాలో వారు ఏ పని చేయకపోయినా ఉండవచ్చును.ఇప్పటి వరకు ఉన్న నిబంధల ప్రకారం.అయితే ఇప్పుడు వారిపై కూడా చర్యలు మొదలుపెట్టింది అమెరికా డిపార్ట్మెంట్ ఆఫ్ హోమ్ల్యాండ్ సెక్యూరిటీ.ఇకపై గ్రేస్ పిరియడ్లో ఉన్నా ఇంటికే పయనం.గ్రేస్ పిరియడ్లో ఉన్న హెచ్1బీ వీసాదారులకు నోటీసు టు అప్పియర్ను పంపిస్తోంది యుఎస్ పౌరసత్వం అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్.దీనినే ఎన్టీఎ అంటారు.ఇది దేశ బహిష్కరణలో మొదటిచర్య.మామూలుగా అయితే దీనిని యూఎస్లో చట్టవిరుద్ధంగా ఉంటున్నవారికి పంపిస్తారు.ఇప్పుడు ఇది వీసాస్థితి మార్పు దరఖాస్తులు పెండింగ్ లో ఉన్న వారికి కూడా అందుతోంది.ఒకసారి ఎన్టిఎ అందితే హెచ్ 1బి వీసాదారులు వీసా సమయ పరిమితి మరింత పెరుగుతుంది. అదే కాక గ్రీన్కార్డ్ రావడం కూడా కష్టమోతుంది. భవిష్యత్తులో అమెరికాలో ప్రవేశించకుండా 3 నుంచి 10ఏళ్ల నిషేధం కూడా విధించే అవకాశాలు ఉంటాయి.రూల్స్ అన్నీ పక్కన పెట్టేసిన అధికారులు స్టేటస్ మార్పు కోసం దరఖాస్తును 60 రోజుల గ్రేస్ పీరియడ్లోపు చేయవచ్చు.ఈలోపు ఎన్టీఎ పంపకూడదు. దరఖాస్తుపై నిర్ణయం వచ్చేవరకు వెయిట్ చేయాలి.కానీ ఇప్పుడు యుఎస్ సిఐఎస్ ఈ రూల్స్ అన్నింటిని పక్కన పెట్టేసింది.గ్రేస్ పిరియడ్లో ఉంటే చాలు నోటీసులు అప్పియర్ను పంపించేస్తోంది.దీంతో హెచ్1బీ వీసా హోల్డర్లు వారి 1:539 (స్టేటస్ మూర్పు కోసం దరఖాస్తు) పెండింగ్ లో ఉన్న సమయంలో ఎన్టిఎ పొందుతున్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కి వర్షాల ముప్పు.కీలక హెచ్చరిక



.బంగాళాఖాతంలో నేడు అల్పపీడనం
.గంటకు 40-50 కి.మీ. వేగంతో బలమైన గాలులు
.ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే ఐదు రోజుల పాటు వర్షాలు

**జూలై24,భారత వాతావరణ** శాఖ ప్రకారం, బంగాళాఖాతంలో నేడు అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ఈ అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే ఐదు రోజుల పాటు వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి.ఈ వాతావరణ వ్యవస్థ ఉత్తర బంగాళాఖాతంలో బలపడి, తీర ప్రాంతాలైన ఉత్తరాంధ్ర,కోస్తాంధ్ర,మరియు రాయలసీమలో మోస్తరు నుంచి భారీ వర్షాలను కలిగించవచ్చు.ప్రత్యేకించి, విశాఖపట్నం,విజయనగరం,శ్రీకాకుళం,గుంటూరు, ప్రకాశం, నెల్లూరు వంటి జిల్లాల్లో వర్షాలు ఎక్కువగా కురిసే అవకాశం ఉంది.అల్పపీడనం బలపడితే, కొన్ని ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కూడా నమోదయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించింది.ఈ వర్షాలతో పాటు గంటకు 40-50 కి.మీ. వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉంది, దీని వల్ల తీర ప్రాంతాల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం మరియు విపత్తు నిర్వహణ శాఖ అధికారులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే బయటకు రావడం తగ్గించాలని కోరారు.మత్స్యకారులకు సముద్రంలోకి వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేశారు.వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచే అవకాశం ఉన్నందున, స్థానిక అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు.ప్రజలు తాజా వాతావరణ సూచనలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని,సురక్షితంగా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని వాతావరణ శాఖ సూచించింది.

## అనిల్ అంబానీ సంస్థలపై ఈడీ రైడ్స్




**జూలై24,రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్** అనిల్ అంబానీకి చెందిన సంస్థలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఢిల్లీ,ముంబై నగరాల్లో దాడులు జరిపింది.సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ నమోదుచేసిన రెండు ఆధారంగా ఈ దాడులు కొనసాగుతున్నాయి.ఈ కేసులో భారీ స్థాయిలో ఆర్థిక అక్రమాలు చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. దాదాపు 35 ప్రాంతాల్లో దర్యాప్తు కొనసాగుతున్నదీదీ,50కి పైగా సంస్థల ఆఫీసులు, రికార్డులను తనిఖీ చేసినట్టు అధికారులు తెలిపారు.25 మందికి పైగా వ్యక్తులను ప్రశ్నించినట్లు సమాచారం.ఈడీ ప్రాథమిక విచారణలో బ్యాంకులు, షేర్‌హోల్డర్లు,పెట్టుబడిదారులు,ఇతర ప్రజా సంస్థలను మోసం చేయడం ద్వారా ప్రజా ధనం దారి మళ్లించే ఘూటైన కుట్ర" ఉందని గుర్తించారు.ఇందులో కొన్ని ప్రైవేట్ బ్యాంకుల అధికారులు,ముఖ్యంగా యస్ బ్యాంక్ మాజీ ప్రమోటర్ల పాత్రపై కూడా దృష్టి సారించారని తెలుస్తోంది. అనధికారిక సమాచారం ప్రకారం.2017 నుండి 2019 మధ్య యస్ బ్యాంక్,రిలయన్స్ అనిల్ అంబానీ గ్రూప్‌కు చెందిన కంపెనీలకు సుమారు రూ.3,000కోట్లు లోన్‌లు మంజూరు చేసినట్లు సమాచారం.ఈ లోన్‌లు మంజూరు చేసే ముందు యస్ బ్యాంక్ ప్రమోటర్ల వ్యక్తిగత కంపెనీల్లోకి డబ్బులు పంపించినట్లు ఆరోపణలు ఉన్నాయి.అప్పులను తిరిగి చెల్లించేందుకు కొత్త లోన్‌లు ఇవ్వడందర్యాప్తులో బయటపడిన అంశాల్లో ఆర్థిక స్థితిగల సంస్థలకు లోన్‌లు మంజూరు చేయడం, అవే డైరెక్టర్లు మరియు అడ్రెస్సులతో అనేక సంస్థలు రిజిస్టర్ చేయడం,అవసరమైన డాక్యుమెంటేషన్ లేకుండా లోన్‌లు మంజూరు చేయడం,షెల్ కంపెనీలకు నిధులు మళ్లించడం,అప్పులను తిరిగి చెల్లించేందుకు కొత్త లోన్‌లు ఇవ్వడం వంటి విషయాలు ఉన్నాయి.ఈ వ్యవహారంలో యస్ బ్యాంక్ అధికారులూ పలు కోణాల్లో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా లాభాలు పొందినట్లు అధికారులు అనుమానిస్తున్నారు.పలు బ్యాంకులు ఈడీ కి నివేదికలు ఈ కేసుపై నేషనల్ హౌసింగ్ బ్యాంక్,సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా,నేషనల్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ అథారిటీ,బ్యాంక్ ఆఫ్ బరోడా వంటి సంస్థలు కూడా తమ నివేదికలను ఈడీకి అందించాయి.నివేదిక ప్రకారం.రిలయన్స్ >>2

## రష్యాలో ఘోర విమాన ప్రమాదం.49 మంది మృతి




**జూలై24,రష్యాలో ఘోర** విమాన ప్రమాదం సంభవించింది. ఇవాళ ఉదయం అదృశ్యమైన అంగారా ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం కుప్పకూలిపోయింది.ఈ ఘటనలో ఎవరూ ప్రాణాలతో బయటపడే అవకాశం లేదని ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ నివేదించింది.అంగారా ఎయిర్‌లైన్స్ కు చెందిన ఏఎన్24 ప్యాసింజెర్ విమానం ఇవాళ ఉదయం బ్లాగోవెష్‌చెన్స్క్ నుంచి చైనా శివారు ప్రాంతం టైండా పట్టణానికి బయల్దేరింది. మరికాసేపట్లోగమ్యస్థానానికిచేరుకుంటుదనంగా. విమానం అదృశ్యమైంది.ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌తో కాంటాక్ట్ కోల్పోయింది.ఆ సమయంలో విమానంలో 43 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది మొత్తం 49 మంది ఉన్నట్లు రాయిటర్స్ నివేదించింది.టైండా పట్టణానికి 15 కిలోమీటర్ల దూరంలో విమానం కూలిపోయినట్లు అధికారులు గుర్తించారు. తొలుత ల్యాండింగ్‌కు ప్రయత్నించగా.వాతావరణం అనుకూలించ లేదని తెలిసింది.ఆ తర్వాత రెండోసారి ల్యాండింగ్ సమయంలో ఈ విమానం ర్యాడార్ నుంచి గల్లంతై కూలిపోయినట్లు రాయిటర్స్ పేర్కొంది. మరోవైపు ప్రమాద స్థలి నుంచి పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడుతున్నాయి.ఈ ఘటనలో ప్రాణ నష్టానికి సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదు.నివేదిక ప్రకారం.ఎవరూ ప్రాణాలతో బయటపడే అవకాశం లేదని తెలిసింది.

## అడవులను కాపాడకుంటే మీరు జైలుకే: సుప్రీంకోర్టు



**జూలై24,తెలంగాణ** సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. హెచ్ సియు అడవులను ధ్వంసం చేయడంపై కోట్టు మొట్టుకాయవేసింది.వారాంతం సమయంలో,రాత్రికి రాత్రి 30-40 బుల్డోజర్లను పెట్టి అడవుల్లోని చెట్లను నరికించాల్సి న అవసరం ఎందుకొచ్చింది అని ఉన్నత ధర్మాసనం ప్రశ్నించింది.అంతేకాదు అభివృద్ధి పేరుతో అడవులను నరకడం సమంజం కాదని హితవు పలికింది.మీ అధికారులను జైలుకు పంపుతాం అడవులను సంరక్షించాలి బాధ్యత ప్రభుత్వానిదే అని సుప్రీంకోర్టు పేర్కొంది.అడవులను సంరక్షి ంచాలా?లేదా మీ అధికారులను జైలుకు పంపాలా?అనే దానిపై మీరే నిర్ణయం తీసుకోండి అని కోర్టు హెచ్చరించింది.అడవుల్లో చెట్లను నరికించి,అది సుస్థిర అభివృద్ధి కోసమేనని చెప్పి సమర్థించు కోలేరని రేవంత్ ప్రభుత్వంపై సుప్రీంకోర చీఫ్‌జస్టిస్ బీఆర్‌గ వాయ్ మండిపడ్డారు.తదుపరి విచారణ ఆగస్టు 13కు కోర్టు వాయిదా వేసింది.ఈ తీర్పు ద్వారా సుప్రీంకోర్టు ఒకకఠినమైన సందేశాన్ని పంపించింది ప్రకృతిని హానిచేసే ఎవరికైనా మినహాయింపు ఉండదని.పర్యవసానాలు తప్పవని స్పష్టమవుతోంది.

## ఐదు గ్రామాలకు త్వరలో నక్షా మ్యాప్లు : మంత్రి పొంగులేటి



**జూలై24,హైదరాబాద్:** దశాబ్దాలుగా రాష్ట్రంలో నక్షా లేని 413 గ్రామాలకు గాను ఐదు గ్రామాలలో ప్రయోగాత్మకంగా చేపట్టిన రీసర్వేను విజయవంతంగా పూర్తిచేశామని వీలైనంత త్వరి తగతిన 5 గ్రామాల్లో సర్వే బౌండరీస్ యాక్ట్ ప్రకారం నక్షామ్యాప నకు తుదిరూపునిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.డాక్టర్‌బిఆర్‌అంబేడ్కర్‌సచివాలయంలోని తన కార్యాలయంలో రీసర్వేపై సిఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, రెవెన్యూ శాఖ కార్యదర్శి వి. లోకేష్ కుమార్, సర్వే ల్యాండ్సెటిల్ మెంట్ కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి సమీక్షించారు.413 గ్రామాలకు నక్షాలు లేవని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ నిజాం కాలం నుంచి 413 గ్రామాలకు నక్షాలు లేవని గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఈ గ్రామాలను గాలికి వదిలేసిందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపా లన్నలక్ష్యంతో ప్రయోగాత్మకంగా మహబూబ్నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్, జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి (కొత్తది) ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగు మడ, >>2

## రూ.200 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తి: డిప్యూటీ సిఎం భట్టి

>> మహిళలు 200 కోట్ల ప్రయాణాలు చేసిన సందర్భంగా రాష్ట్రంలోని 97 డిపోలు, 324 బస్ స్టేషన్లలో ఘనంగా వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను కొనుగోలుతో పాటు నియామకాలను చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రయాణికులకు మెరుగైన రవాణా సదుపాయం, ఉద్యోగుల సంక్షేమానికి టీజీఎస్ఆర్టీసీ ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రతి గ్రామం నుంచి మండలానికి, మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి కొత్త రహదారుల నిర్మాణాన్ని త్వరలోనే ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనర్ మాట్లాడుతూ.. మహాలక్ష్మి పథకాన్ని ప్రస్తుతం 7913 బస్సుల్లో అమలు చేస్తున్నామని, ఆయా బస్సుల్లో ప్రతి రోజు సగటున 35 లక్షల మంది మహిళలు రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. ఈ పథక అమలుకు ముందు ఆక్యూపెన్సీ రేషియో(ఓఆర్) 69 ఉండగా.. ప్రస్తుతం అది 97 శాతానికి పెరిగిందని తెలిపారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన, ఆర్టీసీ ఈడీలు మునిశేఖర్, ఖుస్రోషా ఖాన్, రాజశేఖర్, వెంకన్న, ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్ప, ఇతర హెచ్ఓడీలు పాల్గొన్నారు .

## భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి ఉధృతి

>> ప్రాజెక్ట్ నుండి గోదావరిలోకి నీటి విడుదల వరద ఉధృతి తగ్గించేందుకు చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టు నుంచి 6 గేట్లను ఎత్తి 14,931 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేశారు. ఇది గోదావరిలో ప్రవాహాన్ని మరింత పెంచే అవకాశముంది. ప్రాజెక్టుల నుంచి నీటిని నియంత్రితంగా విడుదల చేస్తూ, పక్కా పర్యవేక్షణలో ఉంచేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు గోదావరి తీర ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని, అవసరమైతే తాత్కాలిక నిలయాలకు తరలించేందుకు రెస్క్యూ బృందాలు సిద్ధంగా ఉన్నాయని అధికారులు వెల్లడించారు.

## విజయ్ దేవరకొండకు మరోసారి ఈడీ నోటీసులు

>> రాన్ని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. ఈ ఆపరేషన్తో ప్రజలకు నాణ్యమైన మద్యం అందే మార్గం సుగమం అయింది. నిబంధనలు పాటించే మద్యం వ్యాపారానికి భరోసా పెరి గింది. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం చర్యలను మరింత వేగవంతం చేసింది.

## అనిల్ అంబానీ సంస్థలపై ఈడీ రైడ్స్

>> హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ కంపెనీ లోన్ పోర్ట్‌ఫోలియో 2017-18లో రూ.3,742 కోట్ల నుండి 2018-19లో రూ.8,670 కోట్లకు పెరిగినట్లు గుర్తించారు.మరోవైపు,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిలయన్స్ కమ్యూనికేషన్ మరియు అనిల్ అంబానీని ఫ్రాడ్" ఖాతాలుగా ప్రకటించింది.ఈ ఆరోపణలు కొత్తవి కావు,2020లో కూడా ఈ అకౌంట్లను ఫ్రాడ్‌గా ప్రకటించి,2021లో దితీ।లో ఫిర్యాదు చేసింది. అయితే తర్వాత ఢిల్లీ హైకోర్టు స్టేటస్ క్వో ఆదేశాలు ఇవ్వడంతో ఫిర్యాదు వెనక్కి తీసుకున్నారు.ఇప్పుడు మళ్లీ ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. .

## ఐదు గ్రామాలకు త్వరలో నక్షా మ్యాపు

>> ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురు, సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండలం షాహిద్ నగర్ గ్రామాల్లో డ్రోన్, ఏరియల్ మరియు ప్యూర్ గ్రౌండ్ ట్రూతింగ్ రోవర్ వద్దతు ల్లో సర్వే నిర్వహించామని తెలిపారు. నిబంధనల ప్రకారం భూయజమానులకు నోటీసుల జారీ చేయడం, గ్రామ సభలు నిర్వహించి యజమానుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని ప్రతి ఒక్కరి భూములకు సర్వే హద్దులను ఖరారు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.5 గ్రామాల్లో నక్షా మ్యాపులు ఈ 5 గ్రామాల్లో ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని మిగిలిన గ్రామాల్లో కూడా రీసర్వే నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల మనోభావాలు, ఆలోచనలకు అనుగుణంగా వారు సంతృప్తి చెందే విధంగా నక్షామ్యాప్ ఉండాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఏం చేసినా అంతిమంగా సామాన్య ప్రజలు, రైతుల సంతోషమే ప్రధానమన్నారు. భూములు అమ్మకం, కొనుగోలు సందర్భంలో హద్దులతో కూడిన సర్వే మ్యాప్ ను ఖచ్చితంగా జత పరచాలని అలాగే దేశంలో ప్రతి పౌరుడికి ఆధార్ నెంబర్ ఎలా ఉంటుందో భూములకు కూడా భూదార్ నెంబర్ కేటాయించాలని భూభారతి చట్టంలో స్పష్టం చేయడం జరిగిందని ఈ ఐదు గ్రామాలలో ఈ రెండు అంశాలను అమలు చేయాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. ఈ ఐదు గ్రామాలలో ఐదు గుంటలకు పైగా ఉన్నభూములకు కొత్తగా సర్వేనెంబర్లు ఇవ్వాలని, అలాగే రెవెన్యూ, ఫారెస్ట్, దేవాదాయ, వక్ఫ్ భూములు ఉంటే వాటి వివరాలను కూడా రికార్డులలో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, సర్వే ల్యాండ్ సెటిల్మెంట్ జాయింట్ డైరెక్టర్ ప్రసన్న లక్ష్మీ.5 గ్రామాలకు చెందిన ఆర్టీవోలు, తహశీల్దార్లు, సర్వే ల్యాండ్ సెటిల్మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్లు, సర్వే నిర్వహించిన ఏజన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# లోక్‌సభలో జాతీయ క్రీడా బిల్లు ప్రవేశం



**జూలై24,దేశంలోని క్రీడా రంగాన్ని** పారదర్శకంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం కీలకమైన అడుగు వేసింది. కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ, లోక్‌సభలో రెండు కీలక బిల్లులను ప్రవేశపెట్టారు. అవి జాతీయ క్రీడా పరిపాలనా బిల్లు 2025, జాతీయ డోపింగ్ వ్యతిరేక (సవరణ) బిల్లు 2025.ఈ బిల్లుల ముఖ్య ఉద్దేశ్యం దేశీయ క్రీడల్లో పారదర్శకత, జవాబుదారీతనాన్ని తీసుకురావడం.గత కొన్నేళ్లుగా వివిధ క్రీడా సంఘాల్లో చోటుచేసుకున్న వివాదాలు, అనియమాలు, డోపింగ్ కేసులు ఈ బిల్లుల పుట్టుకకు కారణమయ్యాయి.ఈ బిల్లులోని ముఖ్యాంశాలలో జాతీయ క్రీడా బోర్డు ఏర్పాటుకు సంబంధించిన నిబంధన కూడా ఉంది. దీని పరిధిలోకి అన్ని జాతీయ క్రీడా సమాఖ్యలు వస్తాయి. క్రీడా సంఘాలకు గుర్తింపు ఇవ్వడం, గుర్తింపు రద్దు చేయడం, నిధులు ఇవ్వడం వంటి అన్ని పనులను జాతీయ క్రీడా బోర్డు చేస్తుంది.ఇప్పటివరకు జాతీయ స్థాయి క్రీడా సంస్థలకు భారత ఒలింపిక్ సంఘం గుర్తింపు ఇచ్చేది. భారత క్రికెట్ నియంత్రణ బోర్డు కూడా ఈ బిల్లు పరిధిలోకి వస్తుంది.కేసుల పరిష్కారం బీసీసీఐ ప్రభుత్వాల నుంచి ఎటువంటి నిధులను స్వీకరించదు. ప్రభుత్వం నుంచి తాము నిధులు పొందట్లేదు కాబట్టి ఆర్టీఐ తమకు వర్తించకూడదని బీసీసీఐ వాదిస్తోంది.ఈ బిల్లులో క్రీడా సంస్థల గుర్తింపు, నియంత్రణ కోసం జాతీయ క్రీడా బోర్డును ప్రతిపాదించారు. తద్వారా క్రీడా పరిపాలనలో స్థిరత్వం, వృత్తి నైపుణ్యం వస్తాయి.వివాదాలను త్వరగా పరిష్కరించడానికి క్రీడా ట్రిబ్యునల్ ఏర్పాటును ప్రతిపాదించారు. దీనితో సివిల్ కోర్టులపై ఆధారపడటం తగ్గుతుంది. అలాగే కేసుల పరిష్కారం కూడా త్వరగా జరుగుతుంది. దీనికి సివిల్ కోర్టుల అధికారులు ఉంటాయి. ఈ ట్రిబ్యునల్ ఎంపిక నుంచి ఎన్నికల వరకు, క్రీడా సమాఖ్యలు, ఆటగాళ్లకు సంబంధించిన వివాదాలను పరిష్కరిస్తుంది. ట్రిబ్యునల్ నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో మాత్రమే సవాలు చేయవచ్చు.పారదర్శకమైన ప్రక్రియ ఈ బిల్లులో పరిపాలనా సమస్యల కోసం అనుభవజ్ఞులైన క్రీడా నిర్వాహకులను నియమించడానికి ప్రాధాన్యత ఇవ్వబడింది. దీనితో కోర్టుల ద్వారా పదవీ విరమణ చేసిన న్యాయమూర్తులను నిర్వాహకులుగా నియమించే పద్ధతి ముగుస్తుంది.క్రీడా సమాఖ్యల ఎన్నికల నిర్వహణను జాతీయ క్రీడా ఎన్నికల ప్యానెల్ నిర్వహిస్తుంది. ఇందులో నిష్పక్షపాతమైన, తక్కువ ఖర్చుతో కూడిన, పారదర్శకమైన ప్రక్రియను నిర్ధారించడానికి ఎన్నికల నిర్వహణలో అనుభవజ్ఞులైన అధికారులు ఉంటారు.క్రీడా సమాఖ్యల సాధారణ సభ, కార్యనిర్వాహక కమిటీ రెండింటిలోనూ ఆటగాళ్ల ప్రాతినిధ్యాన్ని తప్పనిసరి చేశారు. తద్వారా పరిపాలనలో ఆటగాళ్లకు ప్రాధాన్యత లభిస్తుంది.ఈ బిల్లులో జాతీయ క్రీడా సంస్థల కార్యనిర్వాహక కమిటీలో కనీసం నలుగురు మహిళలు ఉంటారని నిబంధన చేర్చబడింది.విశ్వసనీయత అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారుల కోసం స్పష్టమైన వయో పరిమితి, పదవీ కాల పరిమితిని నిర్ణయించారు.దీనతో చాలా కాలంగా కొనసాగుతున్న చట్టపరమైన వివాదాలు, గందరగోళం ముగుస్తుంది.అన్ని రాష్ట్ర, జిల్లా స్థాయి యూనిట్లు జాతీయ క్రీడా బోర్డుతో నమోదు చేసుకోవాలి. తద్వారా జవాబుదారీతనం పెరుగుతుంది.ప్రతి సమాఖ్యలో వివాద పరిష్కార కమిటీలను ఏర్పాటు చేయాలి. తద్వారా అంతర్గత క్రమశిక్షణ నిర్ధారించబడుతుంది.పదేపదే జరిగే గొడవలు తగ్గుతాయి.అథ్లెట్లను ముఖ్యంగా మైనర్, మహిళా అథ్లెట్లను దుర్వినియోగం లేదా వేధింపుల నుంచి రక్షించడానికి ప్రస్తుత చట్టానికి మించి సురక్షితమైన క్రీడా విధానంను ప్రవేశపెట్టారు.ఈ బిల్లు నిధుల దుర్వినియోగాని నిరోధించడానికి విశ్వసనీయతను మెరుగుపరచడానికి ఆర్థిక పర్యవేక్షణ, సమ్మతి అవసరాలను అమలు చేస్తుంది.ప్రధాన కార్యదర్శి జాతీయ క్రీడా బోర్డు కు ఒక అధ్యక్షుడు ఉంటారు. దాని సభ్యులను కేంద్ర ప్రభుత్వం నియమిస్తుంది. ఈ నియామకాలు ఎంపిక కమిటీ సిఫార్సుల ఆధారంగా జరుగుతాయి. ఎంపిక కమిటీలో కేబినెట్ కార్యదర్శి లేదా క్రీడా కార్యదర్శి అధ్యక్షుడిగా, భారత క్రీడా ప్రాధికార సంస్థ (స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా) డైరెక్టర్ జనరల్, ఇద్దరు క్రీడా నిర్వాహకులు (జాతీయ క్రీడా సంస్థకు అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా లేదా కోశాధికారిగా పనిచేసిన వారు)ద్రోణాచార్య, ఖేల్ రత్న లేదా అర్జున అవార్డు గ్రహీత అయిన ఒక ప్రముఖ క్రీడాకారుడు ఉంటారు.బీసీసీఐ కూడా జాతీయ క్రీడా పరిపాలనా బిల్లులో భాగంగా ఉంటుంది. బీసీసీఐ ప్రభుత్వ ఆర్థిక సహాయంపై ఆధారపడకపోయినా, అది ప్రతిపాదిత జాతీయ క్రీడా బోర్డు నుంచి గుర్తింపు పొందవలసి ఉంటుంది. బీసీసీఐ ఇతర అన్ని జాతీయ క్రీడా సమాఖ్యల వలె స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థగా కొనసాగుతుంది.జాతీయ డోపింగ్ వ్యతిరేక సవరణ బిల్లు అయితే దానికి సంబంధించిన వివాదాలను ప్రతిపాదిత జాతీయ క్రీడా ట్రిబ్యునల్ పరిష్కరిస్తుంది. ఏ ఎన్ఎస్ఎఫ్‌పైనైనా ప్రభుత్వ నియంత్రణ ఈ బిల్లు ఉద్దేశ్యం కాదని ప్రభుత్వం చెబుతోంది. సుపరిపాలనను నిర్ధారించడంలో ప్రభుత్వం ఒక సహాయక పాత్ర పోషిస్తుంది. 2028లో లాస్ ఏంజిల్స్‌లో జరగనున్న ఒలింపిక్ క్రీడల్లో 2020 క్రికెట్ ఫార్మాట్‌ను చేర్చారు. ఈ విధంగా బీసీసీఐ ఇప్పటికే ఒలింపిక్ ఉద్యమంలో భాగమైంది.క్రీడల మంత్రి మన్సుఖ్ మాండవియా బుధవారం లోక్‌సభలో జాతీయ డోపింగ్ వ్యతిరేక సవరణ బిల్లు, 2025ను ప్రవేశపెట్టారు. ఈ బిల్లులో జాతీయ డోపింగ్ వ్యతిరేక చట్టం, 2022లో ప్రపంచ డోపింగ్ వ్యతిరేక ఏజెన్సీ (వాడా) సూచనల ప్రకారం సవరణలు ఉన్నాయి. ఈ చట్టం మొదట 2022లో ఆమోదించబడింది.అయితే ప్రపంచ డోపింగ్ వ్యతిరేక ఏజెన్సీ (వాడా) అభ్యంతరాల కారణంగా దాని అమలును నిలిపివేయవలసి వచ్చింది.కేంద్ర ప్రభుత్వం క్రీడలలో జాతీయ డోపింగ్ వ్యతిరేక బోర్డు ఏర్పాటుపై ప్రపంచ సంస్థ అభ్యంతరం తెలిపింది, దీనికి డోపింగ్ వ్యతిరేక నిబంధనల కోసం ప్రభుత్వానికి సిఫార్సులు చేసే అధికారాలు కల్పించాలని ప్రతిపాదించబడింది. ఈ బోర్డులో ఒక అధ్యక్షుడు, కేంద్ర ప్రభుత్వం నియమించిన ఇద్దరు సభ్యులు ఉంటారని ప్రతిపాదించబడింది. జాతీయ డోపింగ్ వ్యతిరేక ఏజెన్సీ (నాడా)ను పర్యవేక్షించే, దానికి ఆదేశాలు ఇచ్చే నిబంధన కూడా ప్రతిపాదించబడింది. వాడా దీనిని స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థలో ప్రభుత్వ జోక్యం అని పేర్కొంటూ తిరస్కరించింది. సవరించిన బిల్లులో బోర్డు నిబంధనను ఉంచారు, అయితే దానికి నాడాను పర్యవేక్షించే లేదా సలహా ఇచ్చే అధికారం ఉండదు.

## రైల్వే ఎఎస్ఎం పరీక్ష ప్రశ్నా పత్రం లీకేజీ కేసు పూర్వాపరాలు

**జూలై24,రెండు దశాబ్దాల** క్రితం రైల్వేలో సంచలనం సృష్టించిన ప్రొబేషనరీ ఏఎస్ఎం పదోన్నతుల పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీ కుంభకోణం కేసు దర్యాప్తు, విచారణలు పూర్తై నిందితులకు ఎట్టకేలకు శిక్ష పడింది. ఈ కేసులో నిందితులలో ఉన్న ఓ ప్రైవేటు వ్యక్తి కేసు ట్రైల్స్ జరుగుతున్న సమయంలో మృతిచెందగా మిగిలిన నాటి 8మంది రైల్వే సిబ్బందిపై నేరారోపణలు రుజువు కావడంతో సిబిఐ కేసుల ప్రత్యేక న్యాయస్థానం జైలు శిక్షను విధించింది. ఈ కేసుకు సంబంధించిన పూర్వాపరాలు ఇలా వున్నాయి.పశ్చిమ రైల్వే బరోడా డివిజన్లో 2002 ఆగస్టులో జరిగిన పదోన్నతుల పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీ కేసులో 8 మంది రైల్వే సిబ్బందిపై నేరారోపణలు రుజువు కావడంతో ఒక్కొక్కరికి ఐదేళ్ల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరిపై రూ.5లక్షల జరిమానా విధిస్తూ అహ్మదాబాద్ సిబిఐ ప్రత్యేక న్యాయమూర్తి తీర్పు ఇచ్చినట్లు సిబిఐ/రైల్వే వర్గాలు తెలిపాయి.చార్జిషీట్ పశ్చిమ రైల్వే బరోడా డివిజన్లో 2002 ఆగస్టు 18న నిర్వహించనున్న రైల్వే ప్రొటేషనరీ సహాయ స్టేషన్ మాస్టర్ పదోన్నతి పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రం లీక్ చేసేందుకు రైల్వే సిబ్బంది, పలువురు ప్రైవేటు వ్యక్తులు నుంచి రూ.50వేల నుంచి లక్ష వరకు నిందితులు అక్రమంగా వసూలు చేసినట్లు ఆరోపిస్తూ అహ్మదాబాద్ చీఫ్ విజిలెన్స్ ఇన్స్పెక్టర్ చేసిన ఫిర్యాదు మేరకు 2002 ఆగస్టు 17న సిబిఐ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి 2003 జూలై 28 న చార్జిషీట్ దాఖలు చేసింది. అహ్మదాబాద్లోని సిబిఐ కేసుల ప్రత్యేక న్యాయస్థానం విచారణలో 8మంది నిందితులు అక్రమార్జనకై నేరపూరిత కుట్ర నేరానికి పాల్పడినట్లు నేరారోపణలు రుజువు అయ్యాయన్నారు.

## పంత్ కుడికాలికి తీవ్ర గాయం



**జూలై23,మాంచెస్టర్** వేదికగా బుధవారం ప్రారంభమైన భారత్-ఇంగ్లండ్ టెస్టులో పంత్ గాయం భారత్‌కు ఊహించని దెబ్బైంది. చివరి సెషన్‌లో క్రిస్ వోక్స్ వేసిన బంతిని రివర్స్ స్వీప్ చేయబోయిన సమయంలో ఆయన పాదానికి బలంగా తాకింది.బంతి బ్యాట్ ఎడ్జ్ తీసుకుని పంత్ కుడికాలికి తగలడంతో తీవ్ర నొప్పి వచ్చింది. వెంటనే షూ విప్పి చూసేసరికి పాదం నలిగిపోయినట్టు స్పష్టమైంది. అక్కడికక్కడే రక్తం కారడం మొదలైంది. ఫిజియో వచ్చి చికిత్స అందించగా, పంత్ నొప్పితో విలవిల్లాడిపోయాడు.నొప్పి భరించలేని స్థితిలో పంత్ ఆటను కొనసాగించలేక రిటైర్డ్ హార్ట్‌గా బయటకి వెళ్లాడు. కాలిని నేలపై పెట్టడానికే ఇబ్బంది పడిన పంత్‌ను మొబైల్ అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించారు. ఆయనకు స్కానింగ్ కూడా నిర్వహించినట్టు సాయి సుదర్శన్ తెలిపారు.ఇన్నింగ్స్‌లో పంత్ ఆకట్టుకున్న బ్యాటింగ్ గాయపడే సమయానికి పంత్ 48 బంతుల్లో 37 పరుగులు చేశాడు. పిచ్‌పై సెట్ అయి ఆడుతున్న సమయంలోనే గాయమవ్వడంతో భారత జట్టు ఆశలపై నీళ్ల చల్లినట్లైంది.లార్డ్స్ టెస్టులో కీపింగ్ చేస్తున్న సమయంలో పంత్ వేలికి గాయమైంది. ఆ సమయంలో కూడా అతను ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో కీపింగ్ చేయలేకపోయాడు. అతని స్థానంలో ధ్రువ్ జురేల్ బాధ్యతలు చేపట్టాడు.ఈ సిరీస్‌లో పంత్ ప్రభావం గణనీయమే ఇప్పటి వరకు పంత్ ఆరు ఇన్నింగ్స్‌ల్లో 425 పరుగులు చేశాడు. రెండు సెంచరీలు, రెండు అర్థ సెంచరీలు నమోదు చేశాడు. సగటు స్కోరు 70.83. ఒకే టెస్టులో రెండు సెంచరీలు చేసిన తొలి కీపర్‌బ్యాటర్‌గా గుర్తింపు పొందాడు.పంత్ మిగతా మ్యాచ్‌లు ఆడగలడా అనే సందేహాలు వెల్లివిరుస్తున్నాయి. గాయం తీవ్రంగా ఉంటే అతను లేకపోవడం భారత బ్యాటింగ్ లైనప్‌కి పెద్ద నష్టం అవుతుంది. ఫిట్‌నెస్ పట్ల ఇప్పుడు అందరిలోనూ ఆందోళన మొదలైంది.ఈ గాయం బాలన్స్‌ను దెబ్బతీస్తుంది: పంత్ టీమిండియాకు కీలక వికెట్‌కీపర్-బ్యాట్స్మన్.అతను లేని పరిస్థితిలో బ్యాటింగ్ లో నిలకడ,వర్క్‌రేట్ ఇదివరకు అందిన అధికారిక నివేదికలు ఆధారంగా పంత్ ఆరు వారాలు రిస్టు తీసుకోవాల్సి ఉందని వైద్య అధిక చేయి చెప్పారు. ఫిట్ అవగానే, టీమిండియా మేనేజ్‌మెంట్ అతని రియాబిలిటేషన్‌పై పనిచేస్తుంది.

## బీజేపీ మెడలు వంచైనా రిజర్వేషన్లు సాధిస్తాం - రేవంత్



**జూలై24,తెలంగాణ ముఖ్యమంత్రి** రేవంత్ రెడ్డి బీసీలకు రిజర్వేషన్ల విషయంలోఆత్మవిశ్వాసంతో కూడిన వ్యాఖ్యలు చేశారు.బీసీ హక్కుల కోసం అవసరమైతే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మెడలు వంచైనా రిజర్వేషన్లు సాధించి తీరతామని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్రంలో బీసీ సామాజిక న్యాయం కోసం తన ప్రభుత్వం కృషి చేస్తోందని,ఈ దిశగా ముందడుగు వేసే సమయం ఆసన్నమైందని చెప్పారు.42 రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలు నిర్వహణకు కసరత్తు రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో బీసీలకు 42రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎంతెలిపారు.ఈరిజర్వేషన్లతో త్వరలోనే స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నద్ధమవు తోందని పేర్కొన్నారు. రైతుల ఉద్యమం సమయంలో మొదట మోడీ ప్రభుత్వం మొండి కేసినప్పటికీ, చివరకు క్షమాపణ చెప్పే స్థితికి రావాల్సి వచ్చిందన్న ఉదాహరణను చెప్పుతూ,బీసీ రిజర్వేషన్ అంశంలోనూ అదే జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.బీజేపీ ధోరణిని విమర్శించిన సీఎం బీజేపీ రాజకీయ ధోరణి ఏమిటంటే తొలుత ససేమిరా అంటారు,తర్వాత పారిపోతారు" అని విమర్శించిన సీఎం రేవంత్, బీసీల విషయంలో తమ ప్రభుత్వ లక్ష్యం చాలా స్పష్టమని అన్నారు.బీసీలకు న్యాయం చేయాలన్నది తమ ఆలోచన మాత్రమే కాదు, సంకల్పమని చెప్పారు.కేంద్రంలో ఉన్న బీజేపీ అడ్డుపడినా,తమ నిర్ణయాన్ని అమలు చేయడంలో వెనకడుగు వేయమని ఆయన తేల్చి చెప్పారు.

## పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి: రాంచందర్ రావు



**హైదరాబాద్:** మరింత ఉత్సాహంతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మహబూబ్ నగర్ జిల్లా మక్తల్ శాసనసభ నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. యూపిఏ హయాంలో యూరియా కోసం రైతులు బారులు తీరిన క్యూలైన్లలో గొడవలు జరిగి, లాఠీచార్జీలు జరిగిన అనేక ఘటనలు చూశామని అన్నారు. కొరత లేకుండా రాష్ట్రాల అవసరాలకు యూరియా దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యూరియా కొరత లేకుండా, ఆయా రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా యూరియా పంపిణీ జరుగుతుందన్నారు. అయినా ఇటీవల బిజెపిని బద్నాం చేయడానికి కొన్ని శక్తులు తప్పుడు ప్రచారానికి పాల్పడుతున్నాయని అన్నారు. రబీ సీజన్ కోసం తెలంగాణకు అవసరమైన యూరియా 9.5 లక్షల మెట్రిక్ టన్నులు అని, కేంద్రం సరఫరా చేసిన యూరియా 12.02 లక్షల మెట్రిక్ టన్నులు అన్నారు. ఇది అవసరానికి మించి 2.5 లక్షల టన్నుల అదనపు సరఫరా అన్నారు. అయినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో కొన్ని ఫర్టిలైజర్ షాపుల ముందు రైతులు బారులు తీరిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే అని అన్నారు. కేంద్రం పంపిన ఎరువులను రాష్ట్రంలోని కొంతమంది బ్లాక్ మార్కెట్కి మళ్లిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే కారణం అన్నారు. కృత్రిమ కొరత, బ్లాక్ మార్కెట్, ఎరువుల డీలర్లపై సరైన మానిటరింగ్ లేకపోవడం, సరఫరా వ్యవస్థపై రాష్ట్ర వ్యవసాయ శాఖ నిరక్ష్య అని రాష్ట్ర ప్రభుత్వ పాలనాపరమైన వైఫల్యానికి నిదర్శనం అన్నారు. యూరియా బ్లాక్ మార్కెట్ను అడ్డుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఎంత మేర అవసరమో అంత మేర యూరియా ఇవ్వడానికి కేంద్రం సిద్ధం గా ఉందని, అయినా రాష్ట్ర ప్రభుత్వం అబద్ధాల ప్రచారంతో రైతుల్లో అపోహలు సృష్టిస్తుం దన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలోని మక్తల్ వంటి ప్రాంతం కాటన్ సీడ్ బౌల్గా పేరుగాం చిందని, అలాంటి ప్రాంతాల్లో కూడా కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఫర్టిలైజర్ స్థాయిలలో బిజెపి విజయాలు సాధించిందన్నారు. రానున్న రోజుల్లో బిజెపి రాష్ట్రంలో మరింత బలమైన వాతావరణం ఉందని, అందుకే కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారంతో ప్రజలను మభ్యపెడుతుం దన్నారు. గతంలో నేను ఎమ్మెల్సీ గా రాష్ట్రవ్యాప్తంగా సేవలందించాను. ఆ సమయంలో మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ప్రజలు నాపై విశేష ఆదరణ చూపారు .

## రాష్ట్ర మంత్రి వివేక్ ను కలిసిన మాజీ మంత్రి సంభాని



**రాష్ట్ర మంత్రి వివేక్** వెంకటస్వామి ను గురువారం మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో సంభాని పూలబొకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇద్దరు నేతల మధ్య సన్నిహితంగా ముచ్చట జరగడం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారి తీసింది.సంక్షేమ, అభివృద్ధి అంశాలపై చర్చ ఈ సందర్భంగా రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల ప్రయోజనాల కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై సంభాని మంత్రి వివేక్‌తో చర్చించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, రైతులకు అందుతున్న మద్దతు ధరలు వంటి అంశాలపై వారు అభిప్రాయాలు పంచుకున్నారు. ప్రజల అభ్యున్నతి కోసం నాయకులు కలిసికట్టుగా పని చేయాలనే దృక్పథాన్ని వారు వ్యక్తం చేశారు.రాజకీయ పరిణామాలపై కూడా ముచ్చట రాష్ట్ర రాజకీయాల్లో తాజా పరిణామాలపై కూడా ఈ భేటీలో నేతలు చర్చించినట్టు సమాచారం. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి అవసరమైన వ్యూహాలు, కార్యకర్తల మద్దతు సాధనపై సమాలోచనలు జరిగాయన్న ప్రచారం సాగుతోంది. ఈ సమావేశం స్నేహపూర్వకంగా జరిగిందని, మానవీయంగా పరస్పర శుభాకాంక్షలు తెలియజేసే సందర్భంగా పరిగణించాలంటూ నేతల సన్నిహితులు తెలిపారు.

